ఒప్పంద ఐడి_______

# అత్యంత ముఖ్యమైన నియమనిబంధనలు (MITC)

(దరఖాస్తుదారుని ఐడి _____________) మరియు మహీంద్ర రూరల్ హౌసింగ్ ఫైనేన్స్ లిమిటెడ్ మధ్య అంగీకరించబడిన ఋణం యొక్క ప్రధాన నియమ నిబంధనలు ఈ క్రింద సూచించబడ్డాయి

| **అంశాలు** | **వివరాలు** |
|---|---|
| 1. **ఋణం**<br>ఆస్తి ధర యొక్క 90% వరకూ మేము నిధులను సమకూరుస్తాము , అయితే అర్హతా ప్రామాణికాలు మరియు MRHFL. యొక్క ఇతర నియమాలకు లోబడి | |
| మంజూరు చేయబడిన ఋణ మొత్తం (అంకెలు మరియు పదాలు రెండిటిలో) | INR__________/-<br>(రూపాయలు__________మాత్రమే) |
| **2. వడ్డీ** | |
| i) వడ్డీ రకం<br>• ఫిక్స్డ్-ఋణం పైన వడ్డీ అమలులోఉన్న ఫిక్స్డ్ వడ్డీ రేటులో ఛార్జి చేయబడుతుంది<br>• ఫ్లోటింగ్ – ఈ ఆప్షన్ క్రింద వడ్డీ MRHFL రిటెయిల్ ప్రైమ్ లెండింగ్ రేటుకు (RPLR)లింకు చేయబడుతుంది. MRHFLRPL మార్కెట్ లో అమలుపరచబడుతున్న వడ్డీ రేటును బట్టి ఎక్కువ చేయవచ్చును లేదా తగ్గించవచ్చును. | |
| ii) వడ్డీ రేటు | ______% (PLR +/-) |
| iii) మారిటోరియమ్/ సబ్సిడి | |
| iv) వడ్డీ తిరిగి ఏర్పరచిన తేది | ఫ్లోటింగ్ రేట్ ఋణాల విషయంలో, MRHF PLR మారిన నెల తరువాతి నెల మొదటి తేదీన రేటు తిరిగి నెలకొల్పబడుతుంది |
| v) వడ్డీ రేటులో మార్పులను తెలియపరచే విధానాలు | వడ్డీ రేటులో మార్పు వివరాలు కంపెని వెబ్ సైట్ అయిన www.mahindrahomefinance.com పైన, బ్రాంచీల నోటీసు బోర్డుపైన, ఉంచబడుతుంది మరియు లేఖ ఇమెయిల్స్ ఎస్ఎమ్ఎస్ లేదా మరే ఇతర అనువైన విధానాల ద్వారా ఖాతాదారునికి అలాంటి మార్పు గురించి తెలియజేయడం జరుగుతుంది. |
| **3. హామీల రకాలు**<br>మీ ప్రొఫైల్, వృత్తి మరియు ఇతర అర్హతా నియమాలపై | |

| | |
|---|---|
| ఆధారపడి, నెలవారి, త్రైమాసికం లేదా అర్ధ సంవత్సరం ఈక్వేట్ చేయబడిన నెలవారీ వాయిదాలలో ఇఎమ్ఐ/ ఇక్యుఐ/ ఇహెచ్ఐ ద్వారా అసలు మరియు వడ్డీ కలిసి ఉన్న మొత్తాన్ని చెల్లించవచ్చును. | |
| **4. ఋణ అవధి (నెలలలో)**<br>గరిష్ఠంగా 25 సంవత్సరాల అవధికి ఋణాన్ని చెల్లించేలా MRHFL వీలుకలిగిస్తుంది, అయితే ఇతర క్రెడిట్ మదింపు మరియు కంపెనీ పాలసీకి లోబడి ఇది ఉంటుంది. | |
| **5. ఋణ వినియోగం**<br>MRHFL ఈ క్రింది వాటికి గృహ ఋణాన్ని ఇస్తుంది -<br>• నివాస యూనిట్ల నిర్మాణం- మీరు సొంతంగా కలిగి ఉన్న స్థలంపై మీరు కలలు కన్న గృహాన్ని మీరు స్వయంగా నిర్మించుకునే ఆనందాన్ని మహీంద్ర హోమ్ ఫైనాన్స్ మీకు అందజేస్తుంది<br>• నివాస యూనిట్ల కొనుగోలు- సిద్ధంగా ఉన్న లేదా నిర్మాణంలో ఉన్న గృహం/ ప్లాటును కొనుగోలు చేయడానికి మా సేవలను అందుకోండి<br>• ప్రస్తుతం ఉన్న నివాస యూనిట్ల మెరుగుదల / పునరుద్ధరణ- మీ ఇంటిని మీరు కోరుకున్న విధంగా పునరుద్ధరించుకోండి, మీ కొరకు ఆర్థిక విషయాలను మేము చూసుకుంటాము<br>• ప్రస్తుతం ఉన్న నివాస యూనిట్లను విస్తరించడం ఒక గదిని నిర్మించుకోవడం, ఆరుబయట ఉన్న ప్రదేశానికి పై కప్పు వేయడం , మీ సదుపాయం కొరకు మరొక అంతస్తును కట్టడం,ఈ సదుపాయలన్నిటిని మా హోమ్ఎక్స్‌టెన్షన్ ఋణాలతో నెరవేర్చుకోండి<br>• గృహఋణం కానిఋణం – ప్రస్తుతం ఉన్న ఖాతాదారులకు వివాహం, వైద్య ఖర్చులు మరియు విద్య కొరకు అదనంగా గృహ ఋణం – | |
| **6. ఫీజు మరియు ఇతర ఛార్జీలు** | |
| **ప్రాసెసింగ్ ఫీజు** | పైన పేర్కొన్న మంజూరు చేయబడిన మొత్తం యొక్క ____ %, అయితే కనీసం రూ. 1000/-; ఋణ దరఖాస్తు ఒకపేళ |

| | |
|---|---|
| | నిరాకరించబడితే, ఇవి తిరిగి ఇవ్వబడవు |
| డాక్యుమెంటేషన్ ఛార్జీలు | INR 1500/- |
| పార్ట్ పేమెంట్/ ప్రీపేమెంట్ ఛార్జీలు | వ్యక్తులకు వ్యాపార ఉద్దేశ్యాలకు మంజూరు చేయబడ్డ ఫ్లోటింగ్ రేటు ఋణాలకు – 4%<br>సొంత నిధుల నుండి కాకుండా వేరేవాటినుండి తిరిగి చెల్లించిన ఫిక్స్డ రేట్ హోమ్ లోన్స్ కు – 3%<br>ప్రీ పెయిడ్ అయిన బకాయా ఉన్న  పూర్తిగా లేదా పార్ట్ అసలు పై ఛార్జీలు విధించబడతాయి |
| ఇన్‌స్ట్రుమెంట్ బౌన్సింగ్ ఛార్జీలు | INR500/- |
| డాక్యుమెంట్ రిట్రీవల్ ఛార్జీలు | INR500/- |
| చెక్కును రద్దు చేయడం మరియు తిరిగి జారీ చేయడానికి ఛార్జీలు | INR500/- |
| డిమాండ్ డ్రాఫ్ట్ పే ఆర్డర్ జారీ ఛార్జీలు | INR150/- |
| అమోర్టైజేషన్ షెడ్యూలును తిరిగి జారీచేయడం | INR100/- |
| ఖాతా స్టేట్మెంట్ తిరిగి జారీచేయడం | INR250/- |
| చిట్టచివరి ప్రీపేమెంట్ స్టేట్మెంట్  ఛార్జీలు | INR250/- |
| డూప్లికేట్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ | INR100/- |
| ఋణం మంజూరు / వితరణ చేయబడకపోత ఫీజు తిరిగి ఇవ్వబడుతుంది | ప్రాసెసింగ్ ఫీజుకు పైన పేర్కొన్నట్లుగా |
| ఫ్లోటింగ్ నుండి ఫిక్స్డ వడ్డీకి , అలాగే ఫిక్స్డ నుండి ఫ్లోటింగ్ కు మారడానికి ఛార్జీలు | ఫ్లోటింగ్ నుండి ఫిక్స్డ వడ్డీకి మారడానికి కంపనీ అంగీకరించదు |
| ఆలస్యం చేయబడ్డ చెల్లింపులకు ఛార్జీలు | **వాయిదాల బకాయిపై నెలకు 2%** |
| 7. ఋణానికి సెక్యూరిటి<br>MRHFL తో తనఖా పెట్టిన ఆస్తిపై సెక్యూరిటీ సృష్టించబడుతుంది. MRHFL చూపే విచక్షణపై ఆధారపడి గ్యారెంటార్లు కొరకు అడుగవచ్చును. MRHFL విచక్షణను బట్టి కొల్లేటర్ల రూపంలో ఇతర సెక్యూరిటీ తీసుకోబడవచ్చును. | |
| ఆస్తి చిరునామా | |
| హామీదారుని ( గ్యారెంటారు) పేరు | |
| ఇతర సెక్యూరిటి (ఏదైనా ఉంటే) | |

## 8. ఋణగ్రహీతలు/ ఆస్తి యొక్క బీమా

ఋణ అవధి అంతటా సబబైన బీమా ద్వారా ఈ తరువాతి రిస్క్ కవరేజ్ తీసుకోమని ఋణగ్రహీతలకు MRHFL ఎల్లప్పుడూ సిఫారసు చేస్తుంది

- కీలక వ్యక్తి కి జీవిత బీమా
- ఆర్థి సహాయం తీసుకుంటున్న గృహానికి అగ్ని బీమా

- ఆస్తి ధరకు తక్కువ కాకుండా ఉన్న మొత్తానికి బీమా చేయబడాలి
- ఋణ అవధికి సమానంగా కనీస వ్యవధికి బీమా చేయాలి

ఋణగ్రహీతలు వారి సొంతంగా బీమా ఏర్పాటు చేసుకోవచ్చును లేదా ఋణగ్రహీత సౌకర్యార్థం సబ్సిడీ చేయబడిన రేటులో బీమాను ఏర్పాటు చేయమని MRHFL ని అభ్యర్థించవచ్చును.

**9. ఋణాలను వితరణ చేయడానికి షరతులు:** మంజూరు లేఖలో వితరణకు ఉన్న షరతులు మరియు ఋణ ఒప్పందం యొక్క షరతుల ప్రకారం వితరణ చేయబడుతుంది.

## 10. ఋణ వాయిదా తిరిగి చెల్లింపు:

- వాయిదా ముందు వడ్డీని మీ మొదటి వితరణ మొత్తాన్ని తీసుకున్న తరువాతి వ్యవధిలో మరియు మీ ఈక్వేటెడ్ వాయిదా మొదలయ్యే ముందు చెల్లించాలి.
- ప్రీ-ఇఎమ్ఐ వడ్డీ ఇఎమ్ఐ లెక్కించిన అదే రేటులో ఛార్జి చేయబడుతుంది మరియు వితరణ చేయబడ్డ ఋణ మొత్తంపై ప్రతి నెల చెల్లించవలసి ఉంటుంది.
- ఋణం యొక్క చివరి వితరణ చేయబడిన నెల తరువాతి నెల నుండి తిరిగి చెల్లింపు మొదలవుతుంది. ఋణం తిరిగి చెల్లింపును ACH ద్వారా లేదా నగదు/ చెక్కు /డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా MRHFL ఆఫీసులు ఎక్కడైనా చెల్లించవచ్చును. చెక్కు/ACH ద్వారా తిరిగి చెల్లింపును అంగీకరించడం కేసును బట్టి MRHFL వారి ఏకైక విచక్షణ ప్రకారం అనుమతిస్తుంది. తిరిగి చెల్లింపుకు పోస్ట్ డేటెడ్ చెక్కులను కూడా MRHFL అంగీకరిస్తుంది.
- వడ్డీ రేటు మరియు వాయిదా మొత్తంలో మార్పు ఏదైనా ఉంటే ఖాతాదారునికి ముందుగానేఅలాంటి ఛార్జీలను తెలియపరుస్తు లేఖ/ ఇమెయిల్స్/ ఎస్ఎమ్ఎస్ లేదా మరే ఇతర వర్తమానం ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

| | |
|---|---|
| వాయిదాల తరచుదనం | |
| వాయిదాల మొత్తం సంఖ్య | |
| వాయిదా మొత్తం | |
| గడువు తేది | |

## 11. గడువు తీరిన మొత్తాన్ని వసూలు చేయడానికి అనుసరించబడే ప్రక్రియ క్లుప్తంగా

గడువుకు వచ్చిన ప్రీ ఇఎమ్ఐ వడ్డీ వాయిదాను చెల్లించడం ఉపేక్షిస్తే, ఈ క్రింది ప్రక్రియలు చేయబడవచ్చును-

- MRHFL సిబ్బంది ద్వారా టెలి-కాలింగ్ మరియు ఫీల్డ్ సందర్శనాలు నిర్వహించబడతాయి
- ఖాతాదారులకు రిమైండర్ ఎస్ఎమ్ఎస్ / లేఖలు పంపబడతాయి
- కలెక్షన్ టీముతో పాటుగా వ్యక్తిగత సందర్శనాలు, నివాసం / వర్తమానం పంపగల ప్రదేశం ఎక్కకిడైనా చేయబడతాయి
- న్యాయాపరమైన చర్య మొదలుపెట్టబడుతుంది
- ఋణ ఒప్పందంలో తెలియపరచినట్లుగా ఉపేక్ష మరియు సంఘటనల ఉల్లంఘున జరిగినట్లయితే, అడ్వాన్సును తిరిగి రాబట్టడానికి లేదా సెక్యూరిటీని అమలు చేయడానికి లేదా న్యాయపరమైన ప్రక్రియను మొదలుపెట్టడానికి మరియు డబ్బును వసూలు చేయడానికి ఉన్న అవసరమైన అలాంటి ప్రక్రియలు / చర్యలను చేబట్టడానికి MRHFL హక్కును అరక్షణ చేసుకున్నది.

## 12. వార్షిక బకాయీ నిల్వ స్టేట్మెంట్ జారీచేయబడే తేది

అభ్యర్థనపై ఖాతాదారునికి ఖాతా స్టేట్మెంట్ అందజేయబడుతుంది మరియు బకాయీ ఉన్న నిల్వ మొత్తం ఎస్ఎమ్ఎస్ ద్వారా తెలియజేయబడుతుంది.

## 13. ఖాతాదారుల సేవలు

ఎ. ఆఫీసు సందర్శన సమయాలు – 9.30AM నుండి 5.30 PM వరకూ

పబ్లిక్ సెలవులకు , 3వశనివారం మరియు ఆదివారం మూసివేయబడి ఉంటుంది

| సేవ రకం | సేవ అందజేయబడగల సమయం |
|---|---|
| ఋణ మొత్తం స్టేట్మెంట్ | దరఖాస్తు తేదీ నుండి 3 పని రోజులు |
| ఋణ అమోర్టైజేషన్ షెడ్యూలు | దరఖాస్తు తేదీ నుండి3 పని రోజులు |
| ఆదాయపు పన్ను సర్టిఫికెట్ | దరఖాస్తు తేదీ నుండి3 పని రోజులు |
| ఒరిజినల్ ఆస్తి దస్తావేజులు జాబితా | దరఖాస్తు తేదీ నుండి మరియు అవసరమైన ఫీజు చెల్లించిన15 పని రోజులు |
| ఒరిజినల్ ఆస్తి దస్తావేజులు ఫొటోకాపీలు | దరఖాస్తు తేదీ నుండి మరియు అవసరమైన ఫీజు చెల్లించిన 15 పని రోజులు |
| ఋణం ముందుగా ముంగిపుకు స్టేట్మెంట్ | దరఖాస్తు తేదీ నుండి మరియు అవసరమైన ఫీజు చెల్లించిన 3 పని రోజులు |
| ఋణం ముగిసిన తరువాత NOC | పూర్తిగా డబ్బు తిరిగి చెల్లించిన (రీపేమెంట్) / ఋణ ఖాతా పరిష్కారం అయిన తరువాత 30 పని దినాలు |
| దస్తావేజులను అందజేయడం ( చెల్లించిన డబ్బు అందుకున్న తరువాత మరియు ఋణ ముగింపు తరువాత | పూర్తిగా డబ్బు తిరిగి చెల్లించిన (రీపేమెంట్) / ఋణ ఖాతా పరిష్కారం అయిన తరువాత 30 పని దినాలు |

## 14. వ్యథలను తీర్చడం (గ్రీవెన్స్ రిడ్రెసల్) :

| | |
|---|---|
| ఫిర్యాదును సమర్పించగల ప్రదేశపు సంప్రదించగల వివరాలు మా కస్టమర్ కేర్ టీముతో మాట్లాడండి | టోల్ ఫ్రీ నంబరు అయిన 1800 233 533 ద్వారా ఫిర్యాదు ఏ రకంది అయినా కాల్ ద్వారా సమర్పించవచ్చును. (సోమవారం నుండి శనివారం వరకూ – 9 AM నుండి 6 PM వరకూ ) మీ అత్యంత సమీప MRHFL బ్రాంచి వద్ద మీ ఫిర్యాదును సమర్పించండి మరియు తదుపరి అనుసరణ కొరకు ఫిర్యాదు టికెట్ ఐడి ని పొందండి. |
| 20 రోజులలో మీ ఫిర్యాదుపై అప్ డేట్ ఏది మీరు అందుకోకపోతే లేదా మీకు అందజేయబడిన పరిష్కారంతో మీరు సంతృప్తి చెందకపోతే, కార్పొరేట్ ఆఫీసులో గ్రీవెన్స్ రిడ్రెసల్ ఆఫీసరును సంప్రదించండి | గ్రీవెన్స్ రిడ్రెసల్ ఆఫీసరు,<br>మహీంద్ర రూరల్ హౌసింగ్ ఫైనేన్స్ లి.<br>యూనిట్ నం. 203, అమితి బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, ఫైర్ బ్రిగేడ్ స్టేషన్ ఎదురుగా, కామని జంక్షన్, ఎల్.బి.ఎస్ మెయిన్ రోడ్ కుర్లా (వెస్ట్), ముంబాయి-400 070<br>టెలి: (022)-6292 9800<br>ఇమెయిల్: mrhflhocomplaint@mahindra.com |
| మీరు ఇప్పటికీ అందజేయబడిన పరిష్కారంతో సంతృప్తి చెందకపోతే, మీరు హౌసింగ్ ఫైనేన్స్ కంపెనీస్, నేషనల్ హౌసింగ్ బ్యాంక్ యొక్క క్రమబద్ధీకరణ అధికారిని మీ ఫిర్యాదులను పరిష్కరించుకోవడానికి నేరుగా సంప్రదించవచ్చును, ఫిర్యాదులను | నేషనల్ హౌసింగ్ బ్యాంక్,<br>రెగ్యులేషన్ మరియు సూపర్విజన్ విభాగం,<br>(కంప్లైయింట్ రిడ్రెసల్ సెల్),<br>4 వ అంతస్తు, కోర్ -5ఎ, ఇండియా హ్యాబిటాట్ సెంటర్, లోధి రోడ్, |

| | |
|---|---|
| ఈ తరువాతి చిరునామాకు పంపవచ్చును లేదా NHB యొక్క వెబ్ సైటును ఉపయోగించి ఆన్‌లైనులో సమర్పించవచ్చును. | న్యూ ఢిల్లీ -110 003.<br>వెబ్ సైట్ : https://grids.nhbonline.org.in/<br>https://nhb.org.in |

ఋణం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు అమలు పరచిన /అమలు పరచబోయే ఋణ మరియు ఇతర సెక్యూరిటీ డాక్యుమెంట్లను రిఫర్ చేయాలని ఇందు మూలంగా అంగీకరించంబడింది.

పైన పేర్కొనబడిన నియమ నిబంధనలను ఋణగ్రహీత/లు ద్వారా చదవబడ్డాయి , ఋణగ్రహీతకు కంపెనీకు చెందిన శ్రీ /శ్రీమతి/ కుమారి ____________________________________________________________________________ద్వారా చదివి వినిపించబడ్డాయి మరియు ఋణగ్రహీత /లు ద్వారా అర్థం చేసుకోబడ్డాయి.

**ఋణగ్రహీత /లు సంతకం లేదా వేలి ముద్ర** **ఋణదాత యొక్క అధీకృతం చేయబడిన వ్యక్తి సంతకం**

గమనిక - MITC యొక్క డూప్లికేట్ కాపి ఋణగ్రహీత /లు కు అందజేయబడాలి